## మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



నర్సాపూర్‌లో బీఆర్ఎస్‌లో చేరిన యువతకు గులాబీ కండువా కప్పుతున్న మంత్రి హరీశ్ రావు

నర్సాపూర్, నవంబర్ 23 : నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు మంత్రి తన్నీరు హరీశ్ రావు సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. నర్సాపూర్ పట్టణంలోని ఓఫంక్షన్ హాల్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ యువ మోర్చా కన్వీనర్ నిఖిల్ గౌడ్, హత్నూర మండలం బీజేపీ ఉపాధ్యక్షుడు పండుగ ముత్యాలు, బీజేపీ నాయకులు చెక్క ప్రవీణ్‌గౌడ్, బాలకృష్ణ, శివ, ప్రవీణ్, దండు కృష్ణ, శ్రీకాంత్, దాసు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, నాయకులు గోపి, బాల్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అశోక్ గౌడ్, నాయకులు సత్యం గౌడ్, సంతోష్ రెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న జీడిపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నేతలు



మనోహరాబాద్ మండలం రంగాయిపల్లిలో పీఏసీఎస్ చైర్మన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నేతలు

# బీఆర్ఎస్‌లో బీజేపీ, కాంగ్రెస్ నేతల చేరిక

చేగుంట, నవంబర్ 23 : అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీకి తాము అండగా ఉంటామని, బీఆర్ఎస్‌లో చేరడం చాలా సంతోషంగా ఉందని చేగుంట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు నాయకులు పేర్కొన్నారు. చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన 40 మంది కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కిషన్‌రావు దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో దుబ్బాకలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కొత్త ప్రభాకర్‌రెడ్డికి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కర్నాల్‌పల్లి, బోనాల్, పులిమామిడి, చెట్ల తిమ్మాయిపల్లి, నడిమి తండాకు చెందిన రెండు వందల మంది ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, నారాయణరెడ్డి, నాయకులు ఉన్నారు.

**పథకాలకు ఆకర్శితులై..**

మనోహరాబాద్, నవంబర్ 23 : సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, కేసీఆర్ నాయకత్వానికి ఆకర్శితులై మనోహరాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరుతున్నారు. మనోహరాబాద్ మండలం జీడిపల్లికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రంగాయిపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ సర్పంచ్ ఎల్లమ్మ బీఆర్ఎస్‌లో చేరగా, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.



చేగుంట: బీఆర్ఎస్‌లో చేరిన కర్నాల్‌పల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు



చేగుంట: కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో చేరిన ఇబ్రహీంపూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు

## చెరువులో పడి ఇద్దరు మహిళల మృతి



కుటుంబీకులను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్సీ ఫరూఖ్‌హుస్సేన్

చేగుంట, నవంబర్23 : ప్రమాదవశత్తు చెరువులో కాలు జారిపడి ఇద్దరు మహిళలు మృతి చెందిన సంఘటన చేగుంట మండల పరిధిలోని పోతాన్‌పల్లిలో గురువారం చోటు చేసుకుంది. చేగుంట పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మం డలపరిధిలోని పోతాన్‌పల్లి గ్రామానికి చెందిన రేణు (38), లలిత (40) గ్రామంలోని వారి కులస్తులు మృతి చెందగా, వారి దినవారి రోజుల కోసం చెరువులో స్నానానికి వెళ్లారు. చెరువులో కాలు జారి పడటంతో ఒకరిని రక్షించ బోయి ఇద్దరు మృత్యువాత పడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఫరూఖ్‌హుస్సేన్ ఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను ప్రభుత్వ దవాఖానకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

చేగుంట, నవంబర్ 23 : రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన సంఘటన నార్సింగి మండలం వల్లూర్ జాతీయ రహదారిపై చోటు చేసుకున్నది. చేగుంట మండల కేంద్రానికి చెందిన బోండ్ల సుశీల (35) వల్లూర్‌లోని వారి బంధువుల ఇంటికి భర్త రాజుతో ద్విచక్రవాహనంపై వెళ్తూ, వెనుక నుంచి మరో బైక్ ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తీవ్ర గాయాలైన సుశీలను హైదరాబాద్ దవాఖానకు తరలిస్తుండగా మార్గ మధ్య మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రామాయంపేట దవాఖానకు తరలించినట్లు తెలిపారు.



చేగుంట పండ్ల బండి వద్ద ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



చేగుంట మండలం కర్నాల్‌పల్లిలో ప్రచారం చేస్తున్న మాజీ ఉప సర్పంచ్ తుమ్మ యాదగిరి, నేతలు

## గ్రామాల్లో ముమ్మర ప్రచారం..

చేగుంట, నవంబర్ 23 : మండల కేంద్రమైన చేగుంటతో పాటు పలు గ్రామాల్లో గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని కర్నాల్‌పల్లిలో బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ తుమ్మ యాదగిరితో పాటు, చేగుంటలో పలువురు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ యాదగిరి, మ్యాకల జయరాములు,సంగ్రుగు రవి,వంజరి శ్రీను,కట్ట శ్రీను,బాబురావు, కే. రాజేశ్ తదితరులు ఉన్నారు.



మనోహరాబాద్ మండలం కొనాయిపల్లి, రంగాయిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, నేతలు

-మనోహరాబాద్, నవంబర్ 23